క్లుప్తంగా

ఆత్మరక్షణకు కరాటే దోహదం

మాస్టర్ బాల్‌రాజ్



విద్యార్థులతో మాస్టర్లు

షాద్‌నగర్: ఆత్మరక్షణ కోసం యువతీ, యువకులు యుద్ధ విద్యలు నేర్చుకోవాలని న్యూ పవర్ కుంగ్‌ఫూ అకాడమీ మాస్టర్ బాల్ రాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆదర్శ కాలనీలో న్యూ పవర్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో కుంగ్‌ఫూ విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన సుమారు 20 మంది విద్యార్థులకు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, బ్లాక్ బెల్టులతో పాటుగా ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో ఎదుటి వారి నుంచి రక్షణ పొందేందుకు విధిగా యుద్ధ విద్యలు నేర్చుకోవాలన్నారు. కరాటేతో శరీరం దృఢంగా తయారవుతుందన్నారు. చిన్నారులు వేసవి సెలవులను వృథా చేయకుండా యుద్ధ విద్యలను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్లు పులిందర్, అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా ఉపేందర్‌రెడ్డి

షాబాద్: బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా గుర్రాల ఉపేందర్‌రెడ్డిని నియమించినట్లు మండల అధ్యక్షుడు దాదె మహేశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రుద్రారం గ్రామానికి చెందిన ఉపేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. కేంద్రంలో పీఎం మోదీ నాయకత్వంలో సుస్థిర పాలన అందుతుందన్నారు. నాయకులు ఇంటింటి వెళ్లి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రధాని మోదీ రైతులకు, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు యాదిశ్, మండల అధ్యక్షుడు మహేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులున్నారు.

మేడేను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కొందుర్గు: కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కార్మిక, కర్షకులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో హాజరై మేడేను జయప్రదరం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాగమ్మ, సత్యమ్మ, జంగమ్మ, అమృత, మంజుల నర్సమ్మ, లక్ష్మమ్మ, చంద్రయ్య, రాములు, నర్సింలు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించండి

ఎంపీపీ రవీందర్ యాదవ్



కార్యకర్తలతో మాట్లాడుతున్న రవీందర్‌యాదవ్

కేశంపేట: మహబూబ్‌నగర్ ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ఎల్లగమోని రవీందర్ యాదవ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ నాయకులు మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, తలసాని వెంకట్‌రెడ్డి, యాదగిరిరావు, వెంకట్‌నారాయణరెడ్డి పాల్గొన్నారు.

యథేచ్ఛగా కాల్వలు కబ్జా

- వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకాలు
- చెరువుల్లోకి చేరని నీరు
- పట్టించుకోని అధికారులు



నీరు లేక వట్టిపోతున్న రామయ్య చెరువు

కొత్తూరు: వర్షపు నీరు ప్రవహించే సహజ సిద్ధమైన పాటు కాల్వలు, వాగులు, గెడ్డలు ఆక్రమణకు గురవడం, ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తుండడంతో చెరువుల్లోకి నీరు చేరక, ఆయకట్టు భూములు బీడువారే పరిస్థితి నెలకొంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినా చెరువుల్లోకి నీరు చేరడం లేదు. వర్షపు నీటిని ఒడిసిపట్టి చెరువుల్లోకి వరద నీటిని తరలించడంలో పాటు కాల్వల ప్రాముఖ్యత చాలా ఉంది. కానీ రియల్ వ్యాపారులు, పరిశ్రమల నిర్వాహకులు తమ స్వలాభం కోసం కాల్వలను ధ్వంసం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రశ్నించే పాలకులు, కొందరు అధికారులకు ముడుపులు ఇస్తుండడంతో వారు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో నీటి ప్రవాహం లేక పాటుకాల్వలు ఉనికిని కోల్పోతున్నాయి. పాటుకాల్వలు ధ్వంసం కావడంతో వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసిన నీరు చెరువుల్లోకి చేరలేని పరిస్థితి ఏర్పడుతుంది. పాటు కాల్వల ధ్వంసం, దారి మళ్లింపు చర్యల ద్వారా నీరు మొత్తం పంట పొలాలు, రోడ్లు, ఇళ్ల మధ్యన పారుతున్నాయి.

మండలంలో చెరువులు ఇలా..

కొత్తూరు మండలం ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో ఉంది. కాగా మండలంలో ఉన్న చెరువుల పరిరక్షణకు హెచ్‌ఎండీఏ ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. వారు తరచుగా చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కబ్జాలు, ఆక్రమణలు లేకుండా చూసుకోవాలి. కాగా కమిటీ చెరువుల పరిరక్షణపై అంతగా దృష్టి పెట్టకపోవడంతో పలుచోట్ల కబ్జాలు, ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపడుతున్నారు. మండలంలో మొత్తం 40 చెరువులు ఉండగా 35 చెరువులు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నాయి. గతంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా సుమారు 21 చెరువులకు మరమ్మతులు చేపట్టారు. అన్ని చెరువుల పరిధిలో 965 ఎకరాల ఆయకట్టు, 96.5 (ఎంసీఎఫ్‌టీ) నీటినిల్వ సామర్థ్యం ఉంది.

దారి మళ్లిన కాల్వలు..

- మండలంలోని సాయిరెడ్డి చెరువు నుంచి కాశన్నకుంటకు వరదనీరు వచ్చే ప్రధాన పాటు కాల్వను కొత్తూరు తండా వద్ద ఏర్పాటైన రియల్ వెంచర్ నిర్వాహకులు దారి మళ్లించారు. దీంతో పాటు చెరువు పైభాగం నుంచి వచ్చే కాల్వలను పూర్తిగా ధ్వంసం చేశారు.
- కాశన్నకుంట నుంచి గోధుమకుంట, బొద్దుకుంటకు వరద నీరు వచ్చే ప్రధాన కాల్వ తమ నిర్మాణాల మధ్యలో నుంచి ఉందని ఓ ప్రముఖ గోదాము సంస్థ దారి మళ్లిస్తూ పైపులైన్ వేశారు.
- చారిత్రాత్మకమైన నందులకత్వ వాగులో రైతులు, మట్టి వ్యాపారులు పెద్ద మొత్తంలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. దీంతో చాలాచోట్ల వాగు ధ్వంసమైంది.
- కొత్తూరు మున్సిపాలిటీలోని కుమ్మరికుంట, ఎల్లమ్మకుంట చెరువుల నుంచి వరద నీరు కిందకు వెళ్లే పాటు కాల్వలను రియల్ వ్యాపారులు ధ్వంసం చేశారు.



కాల్వలు ధ్వంసం కావడంతో పంటపొలాల్లో పారుతున్న నీరు(ఫైల్)

మరమ్మతులు చేపట్టాలి



చెరువుల్లోకి వరద నీరు చేరుకునేందుకు సహజ సిద్ధంగా ఏర్పడిన పాటు కాల్వలకు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రియల్ వ్యాపారులు, పరిశ్రమల నిర్వాహకులు పాటు కాల్వలను ధ్వంసం చేయడం, దారి మళ్లించడంతో వరద నీరు చెరువుల్లోకి సక్రమంగా చేరడం లేదు. దీంతో భారీ వర్షా లు కురిసిన చెరువుల్లోకి నీరు రాని పరిస్థితి ఉంది.

– యాదగిరి, మత్స్యసహకార సంఘం, సభ్యుడు, కొత్తూరు

చర్యలు తీసుకుంటాం



చెరువుల్లోకి వరద నీరు వచ్చే పాటు కాల్వలను ధ్వంసం చేయడం, అనుమతులు లేకుండా మట్టిని తవ్వడం నేరం. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ధ్వంసమైన పాటు కాల్వల పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

–రవీందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ, కొత్తూరు

బీఆర్‌ఎస్ ఖాతా తెరవదు

షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్



కేశంపేట: కొనాయపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కొత్తూరు: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఖాతా కూడా తెరవదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకొని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. కోడ్ ముగిసిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

కేశంపేట: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి మండల పరిధిలోని కొనాయపల్లిలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్నివర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రనాయకులు వీరేశ్, జగదీశ్వర్, ఇబ్రహీం, గిరి యాదవ్, భాస్కర్‌గౌడ్, రాములు, రమేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వాహనాల తనిఖీ

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి వాహనాలను స్టాటిస్టిక్ సర్వేలేన్స్ టీం (ఎస్ఎస్‌టీ) సభ్యులు సీనియర్ అసిస్టెంట్ ప్రమోద్, పోలీస్ సిబ్బంది తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలో భాగంగానే అటుగా వచ్చే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వాహనాలు రావడంతో వాటిని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసి వారిని పంపించారు.

దీపాదాస్ మున్షిని సన్మానించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షిని సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్‌కు విచ్చేసిన దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలను ఎమ్మెల్యే కలిసి శాలువాతో సన్మానించారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

పీసీసీ కార్యదర్శులు
పీసరి సురేందర్‌రెడ్డి, ఎన్. రాంరెడ్డి



అంతారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి

షాబాద్: ఎన్నికల కోడ్ ముగియగానే మహిళలకు రూ.2500, ఉచిత విద్యుత్, ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అంతారం, ముద్దెంగూడ, నరెడ్లగూడ, కుమ్మరిగూడ, సంకెపల్లిగూడ, శేరిగూడ గ్రామాలల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ప్రతీ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గంలో రోజురోజుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కనుమరుగవుతున్నాయని చెప్పారు. నిరుపేదల సంక్షేమమే సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలన్నీ బయటకు వస్తున్నాయని, కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మరోసారి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింలు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని, నాయకులు తమ్మలి రవీందర్, వెంకట్‌రెడ్డి, రవీంధ్రరెడ్డి, తొంట వెంకటయ్య, జాకీర్‌షరీఫ్, నర్సింహులు, అక్తర్‌పాషా, గడ్డం చంద్రయ్య, కుమ్మరి వేణు, సత్తయ్య, కృష్ణ, వెంకటయ్యగౌడ్, ఆనంద్, మాజీ సర్పంచ్‌లు ర్యాలక శేఖర్, బుచ్చయ్య, యాదగిరి, సత్యం, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



మొయినాబాద్: ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డితో ఎంపీటీసీ అర్చన, తదితరులు

మొయినాబాద్: మండలంలోని బాకారం(నాగిరెడ్డిగూడ) ఎంపీటీసీ అర్జున్, కేతిరెడ్డిపల్లి ఎంపీటీసీ రెడ్డిమోని అర్చన సోమవారం మొయినాబాద్‌లో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంజిత్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అదే విధంగా కేతిరెడ్డిపల్లి ఎంపీటీసీ అర్చనతో పాటు మరో 60 మంది యువకులు, మహిళలు, బాకారం ఎంపీటీసీ అర్జున్‌తో పాటు మరో 20 మంది యువకులు, పెద్దమంగళారంకు చెందిన హన్మంత్‌యాదవ్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణయ్య, నాయకులు భిక్షపతిముదిరాజ్, మినాజుద్దీన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ సంధ్యశ్రీశైలం ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మాజీ సర్పంచ్ సంధ్యశ్రీశైలం నివాసానికి వెళ్లి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యమని ఆమె అన్నారు. గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్, రాజుగౌడ్, షాబాద్ దర్శన్, రాజిరెడ్డి, మాణయ్య, మహేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



కొందుర్గులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

కొందుర్గు: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు మామిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదలకు పక్కా ఇండ్లు, భూమి పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డుల పంపిణీ ఇలా ఎన్నో పథకాలు అందించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు మేలు చేకూరుతుందని, కాంగ్రెస్‌కు ఓటువేసి తిరిగి ఇందిరమ్మ రాజ్యం తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు రామయ్యగౌడ్, నరేందర్, కృష్ణయ్య, సయ్యద్ సాదిక్, మానయ్య, రాజేందర్ గౌడ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో..

మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్, జాకారం, మల్కాపహాడ్, గుంజల్‌పహాడ్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, నాయకులు గోబ్ర్యానాయక్, శివ మొగిలి పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోండి

కొందుర్గు: ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అంగన్‌వాడీ టీచర్ ఇందిర సూచించారు. సోమవారం ఆమె జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు వేయకుంటే నష్టపోయేది మనమేనని, ఓటరులో చైతన్యం వస్తేనే మంచి నాయకుడు అధికారంలోకి వస్తాడన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడికి ఓటువేసి గెలిపించాలని సూచించారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము



చేవెళ్ల: ఊరేళ్లలో ఎన్నికల ప్రచారం



షాబాద్: ఎన్నికల ప్రచారంలో నాయకులు

షాబాద్: పదేళ్ల పాలనలో దేశాన్ని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో రానున్నది మోదీ ప్రభుత్వమేనని, కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అబద్ధాల పునాదులతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశం సురక్షితంగా ఉందని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తున్న తరుణంలో మోదీని అడ్డుకొని దేశాన్ని అస్థిరపర్చాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, నరేశ్, రాజేశ్, వినయ్, రాజు, నరేశ్, సాయి ఉన్నారు.

కేంద్రంలో మళ్లీ మోదీ ప్రభుత్వమే

చేవెళ్ల: బీజేపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలంటే ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకే ఓటు వేయాలని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డిలు అన్నారు. మండలంలోని ఊరేళ్ల, మెండివాగు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి కేంద్రంలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో అవినీతి లేని పాలన అందించిన ఘనత బీజేపీదే అన్నారు. దేశం మొత్తం బీజేపీనే కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి మన సీటును మోదీకి కానుకగా అందించాలన్నారు. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, సామ మాణిక్యరెడ్డి, శర్వలింగం, కృష్ణ, అభిలాష్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, సత్యం, తదితరులు ఉన్నారు.

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి

డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి



ఇక్కారెడ్డిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు కోరారు. మండలంలోని చనువెల్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. లేనిపోని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుట్రలను ప్రజలు గమనించాలని సూచించారు. చేవెళ్ల గడ్డపై మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కర్నె శివప్రసాద్, వెంకటేశ్, నర్సింలు, మహేశ్, మాధవ్‌రెడ్డి, చింటూ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ మండల నాయకులు వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.మాలతీ, ఆగిరెడ్డిలు అన్నారు. మండలంలోని కమ్మెట, ఊరేళ్ల గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, కృష్ణ, మహేందర్, నర్సింహారెడ్డి, రాములు, శ్రీనివాస్, శశి, పెంటయ్యగౌడ్, వీరేందర్‌రెడ్డి, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

బాకారంలో..

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతోంది. సోమవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో కాంగ్రెస్ ప్రచారానికి వెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఏ-బ్లాక్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు.

ప్రహరీ కూల్చివేతపై ఆరోపణలు సరికాదు



ప్రహరీ కూల్చివేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, నాయకులు

మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్

షాద్‌నగర్: పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో ఉన్న ఉషోదయ సూపర్ మార్కెట్ భవన ప్రహరీ కూల్చివేత విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో పాత జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఉషోదయ సూపర్ మార్కెట్ భవనానికి సంబంధించిన ప్రహరీని అధికారులు కూల్చి వేయించారన్నారు. అయితే భవన యజమాని మండవ మురళీధర్‌రావు తనపై చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. సెట్ బ్యాక్ లేకుండా భవనాన్ని నిర్మించారని, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీ నిర్మించేందుకు అధికారులు భవన ప్రహరీని కూల్చివేశారని తెలిపారు. ఇందులో తన వ్యక్తిగత ప్రమేయం ఎక్కడా లేదన్నారు. భవనం పక్కనే ఉన్న తన ప్లాటులో రోడ్డు నుంచి వెనక్కి జరిగి ప్రహరీని నిర్మించుకున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్న లేకపోయినా ఇప్పటివరకు తాను ఎవరిని ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ప్రహరీ కూల్చివేసిన ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు, ఈగ వెంకట్‌రాం రెడ్డి, రేటికల్ నందీశ్వర్, అలోనిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బచ్చలి నర్సింహా, నాయకులు యుగేందర్, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, చీపిరి రవియాదవ్, సుధీర్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.